

## కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ 02


# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

ఆదివారం 16 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:20






ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం

# అత్యంత ప్రాధాన్యత 02

ప్రభుత్వ విప్ చింతకుంట - విజయ రమణా రావు

---

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- జిల్లాలో 1,32,229 మంది లబ్ధిదారులకు పెన్షన్లు
- కరీంనగర్ అభివృద్ధికి రూ.890 కోట్ల నిధులు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 02



## కరీంనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ మేయర్ సునీల్ రావు 02



# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 15 ప్రజా జ్యోతి;

ప్రజా సంక్షేమం, జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని, రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, గృహజ్యోతి కింద 1,40,116 కుటుంబాలకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు. మహాలక్ష్మి పథకం కింద 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందించామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 5,982 మంది లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం అందించామని, మరో 5,250 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోళ్లతో పాటు ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించేందుకు రూ.101.45 కోట్ల అంచనా వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంథనిలో 50 పడకల ఆసుపత్రి, రామగుండంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల తదితర పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరై పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డుకు రూ.82 కోట్లు మంజూరయ్యాయని, నాలుగు వరుసలుగా సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ రహదారి పట్టణ ట్రాఫిక్ సమస్యను తగ్గిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాకు పారిశ్రామిక రంగంలో కొత్త పెట్టుబడులు వస్తున్నాయని, కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో రామగిరి మండలం రత్నాపూర్‌లో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయిలో సంగీత నాటక అవార్డు అందుకున్న దురిశెట్టి రామయ్యను సన్మానించారు. వరదల సమయంలో ప్రజలను రక్షించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను అభినందించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది పోలీసు సిబ్బందికి రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు, వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన 244 మంది ఉద్యోగులకు ప్రశంసలు అందజేశారు. విద్యార్థుల దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు బి.శ్రీరాములు, జే.అరుణ శ్రీ, డీసీపీ రాంరెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్డీఓ బి.గంగయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )

ప్రజా పాలనలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో కార్యక్రమానికి హాజరయ్యారు. పోలీస్ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు, జర్నలిస్టులకు ఆయన హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో మహిళలు, బాలికలు ఇప్పటివరకు 8.03 కోట్ల ప్రయాణాలు చేయగా, రూ.366.31 కోట్ల మేర ప్రయోజనం పొందారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9,23,755 సిలిండర్లు అందించామని, ప్రభుత్వం రూ.29.78 కోట్ల సబ్సిడీ చెల్లించిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 1,71,622 విద్యుత్ సర్వీసులకు రూ.182.30 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు. వానాకాలం పంటకు 1,92,628 మంది రైతులకు రూ.206.82 కోట్ల రైతుభరోసా నిధులు జమ చేశామని మంత్రి తెలిపారు. సన్నరకం ధాన్యం విక్రయించిన 28,659 మంది రైతులకు రూ.71.17 కోట్ల బోనస్ అందించామన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడంతో గత ఏడాది 6,130 ఎకరాల నుంచి ఈ వానాకాలంలో 19,135 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఊతం

మొదటి విడతలో జిల్లాకు 10,506 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8,557 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు రూ.222 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. ఇంటి పైకప్పు మార్పు కోసం ప్రతి నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు.

## కరీంనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ టౌన్ ఆగస్టు 15( ప్రజాజ్యోతి )

కరీంనగర్ నగరమంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చాలా ఉత్సాహంగా, దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి. వివిధ డివిజన్లు, యూత్ క్లబ్‌లు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పలు చోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, దేశ పురోగతితో పాటు కరీంనగర్ నగర అభివృద్ధిలో కూడా ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. నగర ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కార్యాలయం, కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు భగత్‌నగర్, రేకుర్తి, గోదాంగడ్డ, రామచంద్రాపూర్ కాలనీ తదితర ప్రాంతాల్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో సునీల్ రావు పాల్గొన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, యూత్ క్లబ్‌లు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానికులు కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వతంత్ర దినోత్సవ వేడు కలు

వేములవాడ,ఆగస్టు,15:ప్రజా జ్యోతి.

వేములవాడపట్టణంలోఆదివారం రోజున రూరల్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సోయినేని కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజెండాఆవిష్కరించారు,స్వతంత్రదినోత్సవశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లోవేములవాడ మార్కెట్, కమిటీచైర్మన్, రొండి.రాజు,ఆత్మ కమిటీ చైర్మన్, ము కుంద రెడ్డి, కాంగ్రెస్, మండల మాజీఅధ్యక్షుడు,వకుళభరణం.శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నా యకులు,బొడ్డు.రాములు, వం గపల్లి. మల్లేశం, వెలిచాల.మల్లేశం,బొడ్డు. ప్రశాంత్, చింతల్ కో టి.రాజు స్కూల్ పిల్లలు తదిత రులు పాలుగోన్నారు.



## రాచర్ల తిమ్మాపూర్ లో గౌడ సంఘంలో జండా కార్యక్రమం.....

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ సర్పంచి అందు సుభాష్ వార్డు సభ్యులు గౌడ సంఘం ప్రతినిధులు జెండా కార్యక్రమాన్ని గౌడ సంఘం అధ్యక్షుడు కొండ పరశురాములు నిర్వహించారు అనంతరము స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు.

## కరీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )

కరీంనగర్‌లో హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా బీజేపీ నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో శనివారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి కోర్టు చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. జాతీయ జెండాలు చేతబూనిన విద్యార్థులు, నాయకులు 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బారీ అపర్ణ-జితేందర్, కో-ఆప్షన్ సభ్యుడు చిగురు రవి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు..

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండల ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# టూ విల్లర్ బైక్, కన్సల్టెన్సీ ఆధ్వర్యంలోజెండాఆవిష్కరణ

**వేములవాడ,ఆగస్టు,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని టు వీలర్ బైక్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న బైక్ కన్సల్టెన్సీ యూనియన్ సభ్యులందరూ సకాలంలో హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధ్యక్షులు కోడం కనకయ్య వారికి కృతజ్ఞతలు తెలిపినారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిందం భగవాన్ క్యాషియర్ భక్తుల నాగరాజు సంయుక్త కార్యదర్శి తాటికొండ గణేష్ సహాయ కార్యదర్శి వాసం శ్రీనివాస్, యూనియన్ సభ్యులు కొత్త అనిల్ కుమార్ గూడూరు నరేష్ అల్లాడి మారుతి భైరవ గణేష్ కోడం శ్రీనివాస్ ఆడేపు మల్లేశం కోడం నెహ్రూ సుధాకర్ బాబు రెడ్డి కుమార్ రాజు పొన్నం రవిచంద్ర తాటికొండ సురేష్ కోడం గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్: ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేటీఆర్ సిరిసిల్ల ప్రాంతం నుంచి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం చురుకుగా పాల్గొన్నారని అన్నారు. స్వరాష్ట్రం సాధించిన అనంతరం మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ రంగాన్ని తెలంగాణలో విస్తరించి, రాష్ట్రానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కేటీఆర్‌కు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని నాయకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా కీలక పాత్ర పోషించే అవకాశం కేటీఆర్‌కు రావాలని, ఆయన నాయకత్వం ద్వారా దేశ యువతకు మరిన్ని అవకాశాలు లభించి దేశ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు, యువత ఐక్యంగా పనిచేసి భవిష్యత్తులో కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, ఎండి. జహంగీర్, శీలం వెంకటేష్, మోతె రవి, పోతారం సతీష్, చందనం ఆంజనేయులు, పడిగె ఆంజనేయులు, భనుక నాగరాజు, కోడె శ్రీనివాస్, వంగూరి దిలీప్, మనీష్, సుంచు నర్సింలు, కొమ్మెటి రాజమల్లు, గంగారి అజయ్, ఇర్రి శ్రీ వాస్తవ్, సిరిసిల్ల పవన్, స్వామి, కరెడ్ల మల్లారెడ్డి, కట్ట దేవరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## - దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు..

## - వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**సుల్తానాబాద్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంతోపాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు దేశ నాయకులు, భారతమాత వేషధారణలతో ఆకట్టుకున్నారు. జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పొన్నమనేని రంజిత్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎస్ఐ చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ కార్యాలయంలో టి. రమేష్, పాత జెండా వద్ద వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, నెహ్రూ విగ్రహం వద్ద చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంఈఓ కార్యాలయంలో ఆరెపల్లి రాజయ్య, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏడీ పి. రామస్వామి, వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిఫ్ కోర్టులో జడ్జి దుర్గం గణేష్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ రమాదేవి, గర్రెపల్లి పీహెచ్‌సీలో పీహెచ్ఎన్ సౌందర్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని సింగిల్ విండో కేంద్రాల్లో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, గౌరవెల్లి మురళీధర్‌రావు, భాస్కర్‌రెడ్డి, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ జాతీయ పతాకాలను ఎగురవేశారు. వివిధ గ్రామాల్లో నారాయణరావుపల్లిలో నామిని రాజిరెడ్డి, గర్రెపల్లిలో వీరగోని రమేష్‌గౌడ్, రేగడి మద్దికుంటలో లావణ్య, తొగర్రాయిలో చిలుక ప్రవంతి, నీరుకులలో కాంపల్లి సతీష్, గట్టెపల్లిలో గుండేటి దేవేందర్, కట్నపల్లిలో ఓగుల పూజ, చిన్నకల్వలలో ఏరుకొండ ప్రవంతి, నారాయణపూర్‌లో గుడుగుల సతీష్, కొదురుపాకలో ఉత్తమకుమారి, ఐతరాజుపల్లిలో దీకొండ భూమేష్, మంచిరామిలో ఉప్పు లక్ష్మి, నరసయ్యపల్లిలో తిరుమలరావు, సుద్దాలలో సంపత్, అల్లిపూర్‌లో సాయికిరణ్, బొంతకుంటపల్లిలో శ్రీరంగారావు, దుబ్బపల్లిలో శోభారెడ్డి, గొల్లపల్లిలో స్వరూప, కనుకులలో కవిత, కదంబపూర్‌లో గట్టయ్య, మియాపూర్‌లో మేకల పోశం, చిన్నబొంకూర్‌లో అబ్బోజు కవిత, కందునూరుపల్లిలో శైలజ, రామునిపల్లిలో అనసూర్య, భూపతిపూర్‌లో చిన్నయ్య, దేవునిపల్లిలో అట్ల కుమార్, సాంబయ్యపల్లిలో భాగ్యలక్ష్మి తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లో కౌన్సిలర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తంరావు, లారీ, వ్యాన్, ఆటోడ్రైవర్ల యూనియన్ నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, జాతీయ నాయకుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండలవ్యాప్తంగా నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చొప్పదండి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల నాయకులు, విద్యార్థులతో కలిసి డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల, మహానుభావుల ప్రాణ త్యాగాల వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని అన్నారు. చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సరిత ఆద్వర్యం లో జాతీయ జెండా ను ఎగురవేయగా, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసారు. మండల కేంద్రములోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో జాతీయ జెండాను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఎగురవేసి పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఎబివిపి)!రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట 80వ స్వాతంత్ర దినోత్సవన్నీ ఘనంగా నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ బి వి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయ్యాయి.అనేకమంది వీరులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన త్యాగఫలంగా మనం ఇరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నాం.ప్రపంచలో భారత్ ను విశ్వగురువు స్థానంలో నిలపడం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా నడుచుకొని, దేశాహితం మరియు దేశభద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ఏ బి వి పి కార్యదర్శి కాసుపక విష్ణువర్ధన్, అభిషేక్,రామ్, చరణ్,ప్రసన్న కుమార్, సిద్ధూ, శ్రీ వర్ధన్, సౌమ్య, స్వామి,రమ్య, రవళి, నిశాంత్, ఉదయ్, కిరణ్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## చీకట్ల మహేష్ నేత్రాలు సజీవం

**చొప్పదండి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం కు చెందిన చీకట్ల మహేష్ (37)ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ సభ్యులకు పోగుల ఉమేష్, కంకణాల సాయి, చొక్కల్ల మనోహర్ , చొప్పదండి లయన్స్ క్లబ్ బాధ్యుడు కొల్లూరి జితేందర్ నేత్రదానం పై అవగాహన కల్పించి తన తమ్ముడు చీకట్ల శ్రీకాంత్, కుటుంబ సభ్యుల అనుమతితో మహేష్ నేత్రాలను వాసన్ ఐ కేర్ ఆసుపత్రి టెక్నీషియన్ చందు ద్వారా సేకరించి హైదరాబాదులోని వాసన్ ఐ కేర్ ఐ బ్యాంక్ కు తరలించారు.ఈ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, వారు భౌతికంగా మరణించినా వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతుడి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపి నేత్రదాత చీకట్ల మహేష్ కు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, చీకట్ల శ్రీకాంత్, చీకట్ల ఆశాలు, చీకట్ల తిరుపతి, చొక్కల్ల మనోహర్, సామంతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట, ఆగస్టు.15(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవన్నీ ఘనంగా నిర్వహించగ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయ్యాయని. అనేకమంది వీరుల ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన త్యాగపలంగానే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఎఎంసి డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వాల్య నాయక్,జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి,శంకర్,మనోజ్,పాల్గొన్నారు.




## సింగిల్ విండో కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ధర్మారం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం మండలంలోని నంది మేడారం,పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు.నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కార్యాలయంలో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో చైర్మన్ నోముల వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సహకార సంఘాల కార్యాలయ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆగస్టు 15 వేడుకలు

**ముస్తాబాద్: ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):**

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం ద్వారా సమాజంలో మార్పుకు దోహదపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## మక్కా మస్జిద్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**ధర్మారం,ఆగస్టు15(ప్రజా జ్యోతి న్యూస్):**

మండలంలోని పత్తిపాక గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మక్కా మస్జిద్ ఆవరణలో మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి మస్జిద్ అధ్యక్షులు ఎండి గులాం నబి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత,సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాల శ్రావణిహరీష్,ఉప సర్పంచ్ పూసల మల్లేశం, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య,యువశక్తి యూత్ సభ్యులు,మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులైనవిద్యార్థులకు ఘన సత్కారం

**వేములవాడ,ఆగస్టు,15:ప్రజాజ్యోతి.**

80వస్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునివేములవాడ ప్రభుత్వఉన్నతపాఠశాలలోశనివారంబహుమతులప్రదానకార్యక్రమాన్నిఘనంగానిర్వహించారు. బీజేపీసీనియర్,నాయకుడు,మామిండ్ల . లక్ష్మీరాజంముఖ్యఅతిథిగాహాజయ్యారు. చదువులోప్రతిభకనబరిచి నఉత్తమఫలితాలుసాధించినవిద్యార్థులనుఆయనఘనంగాసత్కరించి,బహుమతులనుఅందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నతలక్ష్యాలను నిర్దేశించుకుని, భవిష్యత్తులో ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలనిఆకాంక్షించారు. విద్యార్థుల్లోప్రతిభనుగుర్తించిప్రోత్సహించడంద్వారావారిలోఆత్మవిశ్వాసంపెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పురప్రముఖులువిద్యార్థులు,తల్లిదండ్రులుతదితరులుపాల్గొన్నారు.




## బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )**

హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, ఐకమత్యం, నిజాయితీతో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి, ఉన్నత విలువలను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## జాతీయ జెండాను ఆవిష్కరించిన జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

**ధర్మారం,ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్):**



నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జడ్జి మట్ట సరిత మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ప్రాణత్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి సేవలు,త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విజేతలకు జడ్జి మట్ట సరిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీపీ పూరెల్ల రాకేష్, అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ బొట్ల లక్ష్మీ నర్సయ్య,జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం, ట్రెజరర్ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ భీమారపు సంపత్, సీనియర్ ఈసీ మెంబర్ బిసవేని మల్లీశ్వరి, సీనియర్ న్యాయవాదులు నారా అశోక్ రెడ్డి, ఎంపల్లి ప్రకాష్, అల్క వినోద్, న్యాయవాదులు రావుల రజిత,బల్ల సరిత, నలిగేటి కళ్యాణి,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 15( ప్రజా జ్యోతి )**



కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచ దేశాలకు ఆదర్శమని అన్నారు. భారతమాత, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేసి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం, పిరమిడ్స్, జాతీయ నాయకుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రతిభా పోటీలు, పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, ఆగస్టు 15:( ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూసల రోడ్డు ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశ సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత జ్ఞానం, సహనం, దార్శనికతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామిని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్‌గౌడ్, మన్‌కీబాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, కౌన్సిలర్ కందునూరి సమత, ఎగోలపు సదయ్యగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గజబింకర్ పవన్, పల్లె తిరుపతి, బూసరపు సంపత్, బుర్ర సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు గుర్ల వెంకటేష్, నూనె మహేష్‌పటేల్, ఇనుగుల శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు మాటూరి లత, మల్క భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు.

# రియల్ ఎస్టేట్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి:**



పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో జిల్లా రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కటికనపల్లి రవి, ఉపాధ్యక్షుడు నర్ల అంజయ్య, జిల్లా కార్యదర్శి అమీరిశెట్టి సతీష్తో పాటు మల్లెత్తుల లక్ష్మణ్, ఒడ్నాల రమేష్, దేవనంది సది, ఉప్పు సాగర్, బాల్‌రెడ్డి, ధారవేణ పోషన్న యాదవ్, ఉప్పు సతీష్ తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సంఘ నాయకులు, సభ్యుల సమష్టి భాగస్వామ్యంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# బీజేవైఎం మండల అధ్యక్షుడిగా - మంత్రి అరుణ్

**ఇల్లంతకుంట ఆగస్టు 15(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చ అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మంత్రి అరుణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శనివారం రోజు బీజేపీ మండల అధ్యక్షుడు భూమల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ సందర్భంగా మంత్రి అరుణ్ మాట్లాడుతూ తనపై వుంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,మండలంలో యువతను పార్టీ వైపు ఆకర్షించేలా శ్రమిస్తానని పేర్కొన్నారు.



# గీర్వాణి విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చొప్పదండి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కె. కిరణ్ కుమార్ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం ఎందరో వీరుల త్యాగాలకు ఫలితంగా వచ్చిందని, మనమందరం భారతీయులమని అందరూ ఒక్కటే అనే భావనతో ఉండాలని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు భరతమాత, తెలుగు తల్లి, భగత్ సింగ్, జవాన్ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 14(ప్రజాజ్యోతి )**

స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, హెరిటేజ్, ఎక్స్ప్లోరికా విద్యాసంస్థలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు గారు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులచే నిర్వహించబడిన మార్చ్ ఫాస్ట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత,అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, ప్రాచి, వి.యు.యం.ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గోపికృష్ణ,శర్మిష్ఠ, శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ధర్మారంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మారం,ఆగస్టు15(ప్రజా జ్యోతి న్యూస్):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,పట్టణ శాఖ అధ్యక్షులు తుమ్మల రాంబాబు,మాజీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సుల్తానాబాద్‌లో ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ఆగస్టు 15:( ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూసల రోడ్డు ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు భారతమాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశ సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత జ్ఞానం, సహనం, దార్శనికతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామిని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్‌గౌడ్, మన్‌కీబాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, కౌన్సిలర్ కందునూరి సమత, ఎగోలపు సదయ్యగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గజబింకర్ పవన్, పల్లె తిరుపతి, బూసరపు సంపత్, బుర్ర సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు గుడ్ల వెంకటేష్, నూనె మహేష్‌పటేల్, ఇనుగుల శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు మాటూరి లత, మల్క భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరయ్యారు.

## పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన - మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి:

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్‌రెడ్డి పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు పెద్దపల్లి బస్టాండ్ కార్ అసోసియేషన్, ఆటో అసోసియేషన్, ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్, ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, ట్రినిటీ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.



## జాతీయజెండాఆవిష్కరించిన చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,ఆగస్టు,15:ప్రజాజ్యోతి.



ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కొనియాడారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఇది తొలి స్వాతంత్ర్య దినోత్సవం కావడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ భవనంపై చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ పాలకవర్గం తరుపున తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం వెనుక వేలాది మంది త్యాగధనుల కష్టం ఉందని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, పటేల్ వంటి ఎందరో మహనీయులు చూపిన ధైర్యం, చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోవాలని ఆకాంక్షించారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సింగిల్ విండో సొసైటీ ఆవరణ, మున్నూరు కాపు సంఘం భవనం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మహనీయుల ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కోఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వివిద పార్టీల నాయకులు, మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



## ..తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి:**



పెద్దపల్లి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాలకుర్తి మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై లారీ వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టడంతో తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. చీకురాయికి చెందిన పిన్నాశి సతీష్ (38), తన భార్య స్వప్న (30), కుమారుడు విక్కీ (8)తో కలిసి గోదావరిఖనిలో గంగా స్నానం చేసుకుని బైక్‌పై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. పెద్దపల్లి వైపు వెళ్తున్న =జీ 14 += 9250 నంబర్ గల లారీ, అదే దిశలో వెళ్తున్న ూూా 15 ూూ 8097 నంబర్ గల బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో స్వప్న కాలు తీవ్రంగా గాయపడగా, కుమారుడు విక్కీకి చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో పాలకుర్తి మండలంలోని యూనివర్సల్ స్కూల్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు సహాయపడ్డారు. తల్లి, కుమారుడి పరిస్థితిని చూసి స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## సేవాభావానికి గుర్తింపు..సీఐ తిరుమల్ గౌడ్‌కు ప్రశంస పత్రం

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. కరీంనగర్ త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ విధి నిర్వహణలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సమర్థవంతమైన సేవలను గుర్తిస్తూ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా తిరుమల్ గౌడ్ ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత బాధ్యత, సేవాభావం పెరుగుతుందని అన్నారు. తిరుమల్ గౌడ్‌కు ప్రశంస పత్రం లభించడం పట్ల సహచర పోలీస్ సిబ్బంది, అధికారులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా 80వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గంభీరావుపేట ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర) రాజన్న సిరిసిల్ల జిల్లా**

గంభీరావుపేట మండలంలో 80వ, స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రాథమిక సహకార సంఘ సంస్థలో కే డి సి సి బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మండల వ్యవసాయ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుమిరిశెట్టి విజయతిరుపతి, అదేవిధంగా పలు ప్రభుత్వ అధికారులు మండలంలో , మండల రెవెన్యూ ఆఫీస్ పై ఎమ్మార్వో మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ మల్లు గారి పద్మ, విద్యుత్ ఆఫీసులో ఏ ఈ ఆనంద్ కుమార్ , పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్, గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు కోడి రమేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వెంకట యాదవ్, జెండాను ఆవిష్కరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని, స్వేచ్ఛ సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ, ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. మరియు వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో పాటు పలు సంఘాలలో సంఘ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేములవాడ,ఆగస్టు,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని నంది చౌరస్తా వద్ద వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, న్యాత.నవీన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాత నవీన్ జాతీయజెండానుఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపిస్తూ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెను కఎందరోమహనీయులత్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసినస్వాతంత్ర్యసమరయోధులత్యాగాలనుప్రతిభారతీయుడు ఎప్పటికీగుర్తుంచుకోవాలని అన్నారు. మన చేతిలో రెపరెప లాడుతున్న జాతీయ జెండా ఒక వస్త్రం కాదు... కోట్లాది భారతీయుల ఆశలకు, త్యాగాలకు, పోరాటాలకు ప్రతీక. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలను నిజం చేయడం మనందరి బాధ్యత. అని న్యాత నవీన్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో నడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, సమానత్వం కోసం పోరాడుతూ, యువతను ప్రజాసేవ వైపు నడిపించడమే తమ లక్ష్యమని న్యాత నవీన్ స్పష్టం చేశారు.



# మత్స్య సహకార సంఘంలో జాతీయ జెండా ఆవిష్కరణ

సుల్తానాబాద్, ఆగస్టు 15: (ప్రజా జ్యోతి)

పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శి సతీష్, డైరెక్టర్లు కనకయ్య, శ్రీనివాస్, రవి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లాలో 2.46 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి:

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో 2,46,157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం దుర్వినియోగం కాకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని, రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించవద్దని సూచించారు. రైతుల నుంచి ప్రభుత్వం సన్నబియ్యాన్ని కొనుగోలు చేస్తోందని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సుమారు రూ.60 కోట్ల బోనస్ అందిందన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. హోలోగ్రామ్, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను టి-రేషన్ యాప్‌కు అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ.2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, ఆర్డీవో గంగయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎగిరిన మువ్వన్నెల జెండా

## - ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు - జాతీయ పథకాన్ని ఎగరవేసిన ఎమ్మార్వో రాజమల్లు

రామడుగు, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామడుగు మండలంలోని అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దాసరి రాజమల్లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలతో రైతులు ఆనందంగా ఉండాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అరుణ్, డిప్యూటీ తాసిల్దార్ అరుణ్ కుమార్, జిపిఓ లు పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఎగరవేసిన హరీష్

రామడుగు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి)

80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జవ్వాజి హరీష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనంద్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)

తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం జన్మదిన వేడుకలు తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ అంబేడ్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం సంఘం బలోపేతం కోసం ఎంతో కృషి చేస్తున్నారని..రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు చంటి మహేష్, లంక మనోజ్, సాయితేజ, అంజద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాజ్యోతి:**

స్థానిక గాయత్రి విద్యానికేతన్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గేయాలపై నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కరాటే, కర్రసాము శిక్షణ పొందుతున్న విద్యార్థులు చేసిన ప్రత్యేక విన్యాసాలు అలరించాయి. స్వాతంత్ర సంగ్రామం, జాతీయ నాయకులు, మహనీయుల త్యాగాలపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. జాతీయ పండుగలు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, మహనీయుల త్యాగాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అల్లంకి



శ్రీనివాస్ అన్నారు. రాజని దేవి మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, వారి స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15 ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, ఓబీలు, పారిశుద్ధ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పెద్దపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 ప్రజాజ్యోతి:**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. స్టేషన్‌లోని అన్‌లోడింగ్ ప్రాంతాన్ని సందర్శించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రైల్వే సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళు న్నామని తెలిపారు. రైల్వే బోర్డు అధికారులతో చర్చించి రామగుండంమణుగూరు రైల్వే లైన్ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నామని, పనులు వేగంగా కొనసాగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

గత ప్రభుత్వాల హయాంలో పెద్దపల్లి ప్రాంతంలో కనీస సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే, విద్య, మౌలిక వసతుల రంగాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సమావేశాలకు హాజరైన తీరుపై ఎంపీ విమర్శలు చేశారు. సుమారు 20 రోజుల పాటు సమావేశాలు జరిగినప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్‌కు హాజరుకాకపోవడం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. దీంతో సుమారు రూ.250 కోట్ల ప్రజాధనం వృథా అయినట్లు ఆరోపించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎంపీలు పెద్దపల్లి పార్లమెంట్‌కు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తామని వంశీకృష్ణ తెలిపారు.

# వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )**

కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకుల నరసన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇక్రమ్ సికిందర్, గుమ్మడి రాజకుమార్, పడాల శ్రీజ, అజయ్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, బోనాల అశోక్, సముద్రాల రమణరావు, కొలిపాక కనకరాజు, మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, రావణవేణి సంపత్, పంజాల శ్రీనివాస్ గౌడ్,కాసవేణి భూమయ్య, రాచర్ల పద్మ, ప్రభాకర్ రెడ్డి, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది ఎం.డీ. ఖాజా, గుర్రం రాజేశ్వర్ రెడ్డి, కొండా పరశురామ్ గౌడ్, తడకపల్లి రవీందర్, బ్రహ్మాచారి, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సంఘం నూతన కమిటీకి సర్పంచ్ సన్మానం



**రామగిరి, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :**

రత్నాపూర్ యాదవ సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కనవేన ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల రవిని గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో యాదవ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులుగా ముత్యాలు యాదవ్, రవి ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత అభివృద్ధి చెందడంతో పాటు యాదవుల సంక్షేమానికి కృషి చేయాలని సర్పంచ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి-వెంకటేష్, జక్కుల పద్మ-చందన్, చంద్రుపట్ల ప్రతాప్‌రెడ్డి, దుబ్బాక సత్యారెడ్డి, కేశవేన మల్లేష్, సందవేన కుమార్, బోగి సతీష్, దాసరి మల్లి, జక్కుల రాజయ్య, దాసరి సుమన్, మేకల శ్రీనివాస్, ఎలుక గట్టయ్య, పబ్బ మొగిలి, ధర్మల రాజయ్య, మేడగొండ తిరుపతి, జక్కుల రాజేష్, కనవేన అనిల్, డా. రాఘవరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బదనకల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):

బదనకల్ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సురభి కమలాకర్ రావు కుమారుడు సతీష్ రావు పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. అలాగే పాఠశాలకు బెల్‌ను అందించడంతో పాటు, ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. అదేవిధంగా నిన్న నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ నగదు బహుమతులు అందించి అభినందించారు. బాసరలోని ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించిన ఇద్దరు విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజకుమార్, పవన్ శ్రీ, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి నవ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతోనే మువ్వన్నెల జెండా

## - టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రక్తతర్పణం, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయీస్ జె ఏ సి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ టి ఎన్ జి ఓ కమ్యూనిటీ హాల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ తదితరుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా, దేశ దాస్య శృంఖలాల విముక్తి కోసం నాడు సాగించిన స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్ ఎదుట జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల శ్రేయస్సును ఆలోచిస్తూ త్యాగమూర్తులను స్మరిస్తూ జరుపుకునే వేడుక స్వాతంత్ర దినం అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది పాల్గొని బ్రిటీష్ వారిని తరిమికొట్టినారని, జైళ్లకు సైతం వెరవకుండా ఉద్యమం చేశారని, గాంధీజీ, భగత్ సింగ్, సుక్ దేవ్ రాజ్ గురు,సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల స్ఫూర్తితో స్త్రీలు కూడా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికాందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, జి రాజేశం, కోనేటి నాగమణి, నాయకులు రాయి కంటి శ్రీనివాస్ ,గజ్జల శ్రీకాంత్, కె అరవింద్, పుల్లెల మల్లయ్య,మానస, సురేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 15( ప్రజాజ్యోతి )

కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో పంచవర్ష ప్రణాళికలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటుతో దేశ అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. నేటి భారత అభివృద్ధికి నాటి కాంగ్రెస్ నాయకుల దూరదృష్టి, కృషి పునాదిగా నిలిచాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలు

సుల్తానాబాద్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):



విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురు అధికారులు, సిబ్బందిని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, అదనపు ఎస్ఐ అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నారా మనోహర్, మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి, జూనియర్ అసిస్టెంట్ రాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ శివకుమార్, సువర్ణ, కుమ్మరి సతీష్, ఎంపీఓ మౌనిక, ఏడీఈ రామస్వామి, సుద్దాల పంచాయతీ కార్యదర్శి సాగర్ తదితరులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పలువురు ప్రశంసా పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ.. ప్రశంసా పత్రాలు తమపై మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్‌లో రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
## - ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
## - ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -15 (ప్రజాజ్యోతి)**

దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి.. వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

### శకటాల ప్రదర్శన

వ్యవసాయ, ఉద్యానవన శాఖ, చేనేత జౌళి శాఖ, మత్స్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అగ్ని మాపక శాఖ, ఆర్టీసీ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, పౌర సరఫరాల, సర్వే అండ్ రెవెన్యూ శాఖ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పనులు, వివరాలు, పథకాలతో రూపొందించిన శకటాలు ప్రదర్శించారు.

### స్టాళ్ల ప్రదర్శన

అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, పోలీస్ శాఖ, 17వ బెటాలియన్, అటవీ శాఖ, లీడ్ బ్యాంక్ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తదితరులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు, మంచి శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, నగదు అందజేసి .. అభినందించారు.

### మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటోల పంపిణీ

స్త్రీ నిధి ద్వారా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటో లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ అతిథులతో కలిసి పంపిణీ చేశారు.రూపాయలు లక్ష విలువైన ఈ స్కూటీలు 24 మందికి, రూపాయలు 14 లక్షల 25 వేల విలువైన ఈ ఆటోలను అందజేశారు.

### 120 కోట్లకు పైగా రుణాలు

855 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ. 100 కోట్ల 12 లక్షలు, అలాగే 847 సంఘాలకు స్త్రీ నిధి రూ. 20 కోట్ల 66 లక్షల రుణాలను పంపిణీ చేశారు.

### దివ్యాంగులకు

టీవీ సీ సీ స్కీమ్ కింద జిల్లాలోని పలువురు దివ్యాంగులకు ఆటో, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దుంపేటి కుమారస్వామికి ఎలక్ట్రిక్ ఆటో, గుర్రంవాణిపల్లికి చెందిన కంది తిరుమల్ రెడ్డి, ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమిరే పరశు రాముకు హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి అందజేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్







చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏవో రాంరెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సేవలు..

## - ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15( ప్రజాజ్యోతి )





ప్రజలకు రేషన్ సరుకులను మరింత పారదర్శకంగా, సులభంగా, ఆధునిక సాంకేతికతను వినియోగించి అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం రేషన్ సరుకులు పొందుతున్న లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు భవిష్యత్‌లో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. మండలాలు, నియోజకవర్గాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్డుల ద్వారా 3,42,57,109 మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డు పరిమాణంలో ఉండే మన్నికైన వాటర్‌ప్రూఫ్ ్రాఎజ కార్డులు అని తెలిపారు. కార్డుపై ప్రత్యేక ాు= కోడ్ ఉండటంతో లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు నకిలీ కార్డులు, డూప్లికేషన్, అక్రమ క్లెయిమ్‌లకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులకు పింఛన్లు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. పిల్లల ఉన్నత విద్యతోనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పనితీరు, ఉపయోగాలు, వాటి ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలు, రేషన్ పంపిణీ విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కుట్టుమిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డీఎస్ఓ నర్సింగరావు, డీఎం సివిల్ సప్లై రజనీకాంత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హలో కిడ్స్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )

నగరంలోని భగత్‌నగర్ హలో కిడ్స్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులతో దేశభక్తి కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిరిపురం ఈశ్వర్, కరెస్పాండెంట్ సిరిపురం కాశీనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి



కాల్వ శ్రీరాంపూర్ మండ లంలో 80 స్వాతంత్ర దినో త్సవ వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహిం చారు .మండల కేంద్రంలో గల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాపల్లి రాముడు. జెండా ఎగరవేశారు .మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ కుమార్ .ఆసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్ .పోలీస్ స్టేషన్లో ఎస్సై గట్ల సుధాకర్ .సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి .వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. ఎంఆర్సి భవన్ లో ఎంఈఓ సిరిమల్ల మహేష్ .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య. తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఎండి రజాక్. వేద వ్యాస పాఠశాలలో కరస్పాండెంట్ జూపాక ఉమాసాగర్. గుడ్ షెఫర్డ్ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ .గ్రామాలలో సర్పంచులు జెండాలను ఎగురవేశారు .ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేసి మిఠాయిలను పంపిణీ చేసి దేశభక్తిని చాటారు .పలు గ్రామాలలో కుల సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చాకుంట జడ్పీహెచ్ఎస్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చొప్పదండి ,ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి):



చొప్పదండి మండలం చాకుంట గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండిగో స్టేషనరీ, స్కూల్ యూనిఫాం యజమాని, ఒకప్పటి విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ అప్పిడి రాజి రెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్, గైడ్స్ విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పురం మాధవి రాజేశం, తాజా మాజీ ఎం.పి.పి. చిలుక రవీందర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, రాజి రెడ్డికి విద్యార్థుల పట్ల ఉన్న మక్కువ, ప్రేమ, సేవాభావం అభినందనీయమని అన్నారు. చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు తన వంతుగా ఏదైనా సహాయం అందించాలనే సంకల్పంతో, తన సంపాదనలో కొంత భాగాన్ని బడిపిల్లల కోసం వెచ్చిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి స్కౌట్, గైడ్స్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి కార్యక్రమాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. సుమారు 25 మంది స్కౌట్ ,గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాంలను అందజేసిన రాజిరెడ్డిని అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు విద్యార్థులకు సహాయం అందిస్తూ, విద్యాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భారత్ స్కౌట్, గైడ్స్ జిల్లా కార్యదర్శి కంకనాల రామ్ రెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత, ఉపసర్పంచ్ ఏముండ్ల చంద్రశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దాసరి మంగ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం విద్యార్థులకు అమెరికాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న శ్రీనివాస్ ప్రోత్సాహం

ముస్తాబాద్, ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):



గూడెం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామానికి చెందిన బెదుర నర్సయ్యలక్ష్మి దంపతుల కుమారుడు, ప్రస్తుతం అమెరికాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న బెదుర శ్రీనివాస్ నగదు బహుమతులను అందజేశారు.పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి అశ్వితకు మొదటి బహుమతిగా రూ.10,000, రెండో స్థానంలో నిలిచిన రాధికకు రూ.5,000 నగదు బహుమతులను అందించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడంతో పాటు, ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని బహుమతులు అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన వంతు సహకారం అందిస్తున్న శ్రీనివాస్‌కు గ్రామ ప్రజల తరఫున మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఇవి స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 15( ప్రజాజ్యోతి )

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కరీంనగర్ టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశంపై మమకారాన్ని ప్రతి ఒక్కరూ చాటాలని అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తితో వేడుకల్లో పాల్గొని, స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో అడ్‌హాక్ కమిటీ సభ్యులు రొడ్డ శ్రీనివాస్, దామెర సత్యం, నాగుల బాలగౌడ్, సందబోయిన రాజేశం, ఇట్టామల్లేశం, ఎల్లిమిల్ల కిషన్, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినీత్, రొడ్డ శ్రీధర్, లొంక భాస్కర్ శర్మ, దాసరి రామకృష్ణ రెడ్డి, కళ్యాడప్ నరేష్, ఆకుల కాంతయ్య, నూనె రజిత, వడ్కాపురం లక్ష్మిరాజ్యం, ఎన్నం రమేష్, పెరుమాండ్ల సతీష్ గౌడ్, బి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## పాలకులు మారుతున్నా పేదల బతుకులు మారడం లేదు

### - సి పి ఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 15( ప్రజాజ్యోతి )

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయి 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నా పేదల బతుకుల్లో ఆశించిన మార్పు రావడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇల్లందకుంట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):

ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. క్రాంతి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ సర్వసన్నద్ధంగా ఉందన్నారు. వేడుకల పేరుతో యువత బైక్ రేసులు, రోడ్లపై అల్లర్లు లేదా ఇతరులకు అసౌకర్యం కలిగించే చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ పోలీసు శాఖకు సహకరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో, అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 / 112కు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.





## గజసింగవరం ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ల ప్రారంభం

గంభీరావుపేట ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గంభీరావుపేట మండలం గజసింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండూరు రవీందర్‌రావు, స్థానిక గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమలతో కలిసి కంప్యూటర్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం పడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.కంప్యూటర్ల ఏర్పాటుతో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరుగుతుందని, ఆధునిక విద్యా విధానానికి అనుగుణంగా వారు ముందుకు సాగేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు రవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రేణుక, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కరీంనగర్ క్రైం, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ప్రతిబింబించేలా కమిషనరేట్ పరిధిలోని అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.అలాగే కమిషనరేట్ పరిపాలనా కార్యాలయం (సీపీఓ) వద్ద అడిషనల్ డీసీపీ (పరిపాలన) పి. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ డీసీపీ పి. వెంకటరమణలు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనాలు స్వీకరించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటాలను అధికారులు స్మరించుకున్నారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో పోలీసు శాఖ కీలక బాధ్యతను నిర్వర్తిస్తోందని పేర్కొన్నారు.వేడుకల అనంతరం కమిషనరేట్‌లోని పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ ఆనందాన్ని పంచుకున్నారు.పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.జాతీయ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన పోలీసు ఉన్నతాధికారులు,మినిస్టీరియల్ విభాగం అధికారులు,వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరా హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )** కోరా హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి. సంతోష్ రెడ్డి, సిటీ యూనియన్ బ్యాంక్ కరీంనగర్ మేనేజర్ వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావాలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వరప్రసాద్, రామిరెడ్డి, సింహాచలం హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రాజ్‌భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడికి అరుదైన ఆహ్వానం

**గంభీరావుపేట ఆగస్టు 15 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు టి. సంపత్ కుమార్ కు తెలంగాణ రాజ్‌భవన్ నుంచి అరుదైన గౌరవం లభించింది. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, జానకి శుక్లా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి సంపత్ కుమార్‌నుఆహ్వానించారు.గవర్నర్ దంపతుల ఆహ్వానంతో ఆగస్టు 15న సాయంత్రం రాజ్‌భవన్ లాన్స్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఆయనకు దక్కింది. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు గుర్తింపు తీసుకురావడంలో సంపత్ కుమార్ చేస్తున్న కృషికి ఈ ఆహ్వానం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నారు.జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్న సంపత్ కుమార్‌కు రాజ్‌భవన్ నుంచి నేరుగా ఆహ్వానం అందడం పట్ల దమ్మన్నపేట జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇల్లందకుంటలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**ఇల్లందకుంట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉప్పల రమేష్, చింతల ఐలయ్య, కంకణాల రవీందర్‌రెడ్డి, కంకణాల సురేందర్‌రెడ్డి, మట్ట పవన్‌రెడ్డి, మురహరి గోపాల్, ఉప్పు దుర్గయ్య, తుపాకుల సతీష్, చదువు సాయిరెడ్డి, జోడు సంపత్, జంగం సమ్మయ్య, చిపతి శ్రీకాంత్, జలపతి, ఎలవేని శ్రీధర్, ఏనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కీర్తిశేషులు సబ్బని చంద్రయ్య రాజవ్వ, వారి జ్ఞాపకార్థంగా క్రీడా పోటీలు

- జ్ఞాపకార్థంగా విద్యార్థులకు బహుమతులు అందజేత..

**ముస్తాబాద్, ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆగస్టు 15 సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కీర్తిశేషులు సబ్బని చంద్రయ్య, కీర్తిశేషులు సబ్బని రాజవ్వ జ్ఞాపకార్థం వారి కుమారుడు సబ్బని స్వామి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సబ్బని స్వామి అందించిన సహకారాన్ని వారు అభినందించారు.





## మంథని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నగదు బహుమతుల ప్రధానం

మంథని, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):

80వ భారత స్వతంత్ర దినోత్సవాన్ని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సూదాడి సుమలత మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దృఢమైన భారత దేశ నిర్మాణంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. అనంతరం గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత నగదు బహుమతులను అందజేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు చౌడారపు శ్రీనివాస్ శిష్యుడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న కూర సంతోష్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 24 వేలు బహుమతిగా అందిచారు. ఇదే పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పరంజ్యోతి గత విద్యా సంవత్సరంలో మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని అక్షిత కు రూ. 10 వేలు, గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెండవ స్థానం సాధించిన బొగ్గుల సహస్రకు రూ.3 వేలు, మూడవ ర్యాంకు సాధించిన విక్రాంత్ కు రూ. 2 వేలు89 అందజేశారు. మంథని వాస్తవ్యులు నచ్చుగారి



సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం ఆయన సతీమణి భారతి, కుమారుడురాజేష్ కుమార్ ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న బుక్క సాయి మహ, కొమురోజు వరుణ్ తేజ్ లకు రూ. 7వేల 5 వందల చొప్పున మొత్తం రూ. 15వేలు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో గణిత శాస్త్రంలో 100 మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున రూ.8 వేలు, ఈ విద్యా సంవత్సరంలో గడిచిన రెండు నెలలకు అత్యధిక హాజరు శాతం సాధించిన విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ లను పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అందజేశారు. నగదు బహుమతులను అందజేసిన వారందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుతో పాటు ఉపాధ్యాయలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### - జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షులు

తిమ్మాపూర్, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి ):-

కరీంనగర్ జిల్లా అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం 80 ఏళ్ల స్వాతంత్ర ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలను మరువలేమన్నారు.దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని,యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని ఈ వేదికగా పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీ అసోసియేషన్ బాధ్యులు సల్ల రాజయ్య,సిరిపురం శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి,రాజిరెడ్డి,ఐతం మహేష్,ముత్యాల శంకర్ శర్మ ,నరాల ప్రవీణ్,మృత్యుంజయం,చిందం మనోహర్,శోభ, బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## కోనరావుపేట మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కొనరావుపేట, ఆగస్టు.15(ప్రజాజ్యోతి)

కోనరావుపేట మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీలు తీస్తూ దేశభక్తి నినాదాలతో పురవీధుల నుండి సందడి చేశారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో వరలక్ష్మి, జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో స్నిగ్ధ, పోలీస్ స్టేషన్లో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, సెస్ కార్యాలయం వద్ద ఎఇ దివ్య, బిజెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు మానుక సత్యం,లు ముువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి దేశభక్తిని చాటారు. మండలంలోని వివిధ గ్రామాలలో నీ గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేషారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు.





## ఉత్తమ ఉద్యోగులుగా సైదాపూర్ తహసిల్దార్, సిబ్బంది ఎంపిక - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అరుదైన గౌరవం

సైదాపూర్, ఆగస్టు 15:( ప్రజా జ్యోతి )

సైదాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో సేవలందిస్తున్న పలువురు అధికారులు మరియు సిబ్బంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.మండలంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రేషన్ కార్డుల లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ పురస్కారాలు దక్కాయి. తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మరియు జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్లు తమ విధుల్లో చూపిన చొరవ, విశేష కృషిని అధికారులు మరియు స్థానికులు కొనియాడారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో ఈ సిబ్బంది చూపిన ప్రతిభను గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేయడం పట్ల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారాలు అందుకున్న తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ వినోద్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్లకు పలువురు అభినందనలు తెలిపారు.



## తెర్లుమద్ది గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):

తెర్లుమద్ది గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బైతి దుర్గమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనకవ్వ మామిండ్ల, వార్డు సభ్యులు భద్ద రాములు, చిర్రం మహేష్, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య పాల్గొన్నారు.అలాగే గ్రామ ప్రజలు, యువకులు, వైద్య సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు సూచించారు.



# కొత్తపల్లి లోని వెలిచాల కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొత్తపల్లి/ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

కరీంనగర్: కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయం, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో, మరియు రైతు మార్కెట్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా కార్యాలయం, మార్కెట్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకుల నరసన్న పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఐమీా. పద్మావతి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, ఓదేలు, రణవేణి సంపత్, మలోతు మాలతి, కాజా ఖాన్, బోనాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, రుద్ర రాము, తప్పట్ల రాజు, పల్లె శివకుమార్, భూమయ్య, జగ్గని కనకయ్య, అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో దేశభక్తి స్ఫూర్తి పెంపొందాలి

## - ఎంపీ వంశీకృష్ణ

రామగిరి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సొసైటీ ప్రతినిధులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. యువత విద్యతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

రామగిరి, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో రీజినల్ చైర్మన్ లయన్ కావేటి రాజగోపాల్ జన్మదినం సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలను సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# బేగంపేటలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

రామగిరి, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :



మండలంలోని బేగంపేట గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్‌షెల్టర్ ఆవరణలో జరిగిన వేడుకల్లో దాసరి శివ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు, నూతన జకేపీ భవనం, సిమెంట్ విద్యుత్ స్తంభాలు, బోర్లు, చేతిపంపులతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలవల శంకర్, మాజీ సర్పంచ్ లక్కర్తి మల్లయ్య, వార్డు సభ్యులు మాతంగి సంజీవరాణి-కుమార్, నేదురు సురేష్, అంకతి కుమార్, సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి.... ఎంపీడీవో సత్తయ్య...

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15( ప్రజాజ్యోతి )



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రోజు ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్తయ్య చారి ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజలు సమస్యలను రాత పూర్వకంగా తెలియజేసుకోవచ్చని అన్ని శాఖ విభాగంలో అధికారులు ఉంటారని తమ సమస్యలను తెలియజేయవచ్చునని అన్నారు.

# వీణవంక లో ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం

వీణవంక, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి )

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పందన సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు పట్ల ఉన్న అభిమానం, ప్రేమతో వీణవంక టౌన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మోటం శ్రీనివాస్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మోటం శ్రీనివాస్ మాట్లాడుతూ.. వొడితల ప్రణవ్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్‌లో మరింతగా పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ప్రణవ్ బాబు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మదాసి సునీల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## - ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్

రామగిరి, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :

స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ అన్నారు. శనివారం సింగరేణి ఆర్‌జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం కార్యాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ఆర్‌జీ-3 జీఎం సుంకర మధుసూదన్, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని, ఉద్యోగుల సమష్టి కృషితో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. భద్రతకు ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వహించాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులు, సెక్యూరిటీ, మెడికల్ విభాగాల సిబ్బందిని పురస్కారాలు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి-ఎంపీ వంశీకృష్ణ

రామగిరి, ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) :

అమృత్ భారత్ పథకం కింద పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. స్టేషన్‌కు చేరుకున్న ఎంపీకి రైల్వే అధికారులు చేపడుతున్న పనుల వివరాలను, ఇప్పటివరకు పూర్తయిన పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లు, ప్రయాణికుల సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు కొనసాగుతున్న సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగ ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తయితే ప్రయాణికులకు మెరుగైన వసతులు



అందుబాటులోకి రావడంతో పాటు స్టేషన్‌కు కొత్త రూపు వస్తుందని ఎంపీ పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం కేంద్ర రైల్వే శాఖ దృష్టికి అంశాలను తీసుకెళ్లి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పెద్దపల్లి ప్రాంత అభివృద్ధిలో రైల్వే రవాణా వ్యవస్థ కీలకమని, ప్రయాణికులతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు ఎంతో అవసరమని ఎంపీ అన్నారు. అనంతరం మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులకు సూచించారు.

## రాచర్ల బొప్పాపూర్ "ఉత్తమ" గ్రామ సర్పంచ్....

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 ప్రజా జ్యోతి

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ కి ఉత్తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రాన్ని అందజేశారు పరిపాలన కార్యనిర్వాహన ఉత్తమ పాలన అందించినందుకు ప్రశంస పత్రం అందజేసినట్లు సర్పంచి గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గ సభ్యులు తెలియజేశారు.



## తనుశ్రీ డెవలపర్స్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తిమ్మాపూర్, ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తనుశ్రీ హెడ్ ఆఫీస్ లో శనివారం 80వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎలుక సంతోష్ కుమార్ భారత మాతకు వందనాలు సమర్పించారు. అందరికి స్వీట్స్ పంచారు.ఈ కార్యక్రమంలో సీఎండీ సంతోష్ కుమార్,డి జ్యోతి, శోభరాణి, కొంపెల్లి కవిత, సౌమ్య రెడ్డి, పద్మ రఘుపతి, నరేష్, అంజన్న, రిపోర్టర్ శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కోరుట్ల రూరల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

కల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తదనంతరం గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి లత రమేష్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడు కోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు సర్పంచ్ శ్రీమతి లత రమేష్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసిన సర్పంచ్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల్లో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి లత రమేష్, మాజీ ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ జంగా స్వామి, వార్డు సభ్యులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా సమస్యల పరిష్కారానికి కలంతో పోరాడుదాం

స్వాతంత్ర స్ఫూర్తిని చాటున జర్నలిస్టులు,

ఎండపల్లి, ఆగస్టు 15, ప్రజా జ్యోతి

ఎండపల్లి మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే,ఐజేయూ అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, సమాజ శ్రేయస్సు కోసం మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కలంతో పోరాడుదాం అని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ పాత్రికేయులు బాలసాని శ్రావణ్ కుమార్,నాగ సముద్రాల శ్రీనివాస్ చిలుక సతీష్, బొడ్డు రాజేష్, బెత్తపు లక్ష్మీరాజం గుండ గంగయ్య,ఉప్పు రమేష్ తోడేటి మల్లేశం, మహ్మద్ రియాజ్ ,పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి, ఆగస్టు 15, ప్రజా జ్యోతి:

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బండ లింగాపూర్, గంగోని బాలయ్య, ఎర్రాపూర్ మాజీ సర్పంచ్ భూక్య రాజు నాయక్, వెంకట్రావుపేట ఆదర్శ రైతు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏశాల శేఖర్‌రెడ్డి, 11వ వార్డు బీసీ నాయకుడు కల్లెం నరేష్‌తో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "స్వాతంత్ర్య వేడుకల్లో సేవా స్ఫూర్తి.. పోతారం పాఠశాలకు విరాళాల వెల్లువ"

**కథలాపూర్, ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని పి.ఎం. శ్రీ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు దేశభక్తి స్ఫూర్తితో వేడుకల్లో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ స్వప్న జలందర్ పాఠశాల అభివృద్ధికి కీలక ప్రకటన చేశారు. విద్యార్థుల పారిశుధ్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు పాఠశాల ఆవరణలో నూతన టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల అవసరాల కోసం ఉపసర్పంచ్ నర్సయ్య రూ.4 వేలు విలువైన యుటిలిటీ బౌల్స్‌ను అందజేశారు. వార్డు సభ్యులు పులి నీలిమ రవి, యాటకర్ల అశోక్ పాఠశాల శాశ్వత విద్యానిధికి చెరో రూ.5 వేలు చొప్పున విరాళం అందించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి మరింత బలం చేకూరనుంది. పాఠశాల అభివృద్ధికి విరాళాలు, సహకారం అందించిన ప్రజాప్రతినిధులు, దాతలకు హెచ్ఎం, ఏపీసీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమానత్వం వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం - నూనె రాజేశం

**రామగిరి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :**

సమానత్వం వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని సామాజికవేత్త నూనె రాజేశం అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం వద్ద బీసీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. మంథని డివిజన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కవి, రచయిత, సామాజిక కార్యకర్త నూనె రాజేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె రాజేశం మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తయినా, నేటికీ సామాన్య ప్రజలు పూర్తిస్థాయి స్వేచ్ఛ, సమాన అవకాశాలను అనుభవించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదలో అధిక భాగం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమానత్వం లభించినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కొండ సమ్మయ్య, సముద్రాల తిరుపతి, మాచిడి సమ్మయ్య గౌడ్, నీర్ల అంజయ్య, సీహెచ్ వెంకటేష్, తూన్డ్ల రాజమౌళి, ఆరెందల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ప్రసంగంలో రత్నాపూర్

### - రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో కోకాకోలా
### - స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు - పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం

**రామగిరి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

పెద్దపల్లి జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికగా రత్నాపూర్ పేరు మార్మోగింది. జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు చేసిన ప్రసంగంలో రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చింది. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ కోకాకోలా రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో రత్నాపూర్‌లో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించడం జిల్లా పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో కోకాకోలా సంస్థ పెద్దపల్లి జిల్లాకు వస్తోందని తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించినట్లు వెల్లడించారు.

**ప్రసంగంలో ప్రత్యేకంగా రత్నాపూర్ ప్రస్తావన :**

జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్న క్రమంలో ప్రభుత్వ విప్ కోకాకోలా పరిశ్రమ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో ప్రముఖ సంస్థ రత్నాపూర్‌లో అడుగుపెట్టనుండటం పెద్దపల్లి పారిశ్రామిక అభివృద్ధికి కీలక పరిణామమని పేర్కొన్నారు. ఇప్పటివరకు సింగరేణి, ఎన్టీపీసీ వంటి భారీ సంస్థలతో పారిశ్రామిక గుర్తింపు పొందిన పెద్దపల్లి జిల్లాకు కొత్త పెట్టుబడులు రావడం ద్వారా పరిశ్రమల విస్తరణకు మరింత అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో రత్నాపూర్‌లో కోకాకోలా పరిశ్రమ ఏర్పాటు జిల్లాలో కొత్త పారిశ్రామిక అధ్యాయానికి నాంది పలకనుందని అభిప్రాయపడ్డారు.

**స్థానిక యువతకు ఉపాధి ఆశలు :**

కోకాకోలా పరిశ్రమ రాకతో రత్నాపూర్, రామగిరి మండలంతో పాటు పరిసర ప్రాంతాల యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. పరిశ్రమకు అనుబంధంగా రవాణా, సరఫరా, నిర్వహణ, సేవలు, చిన్న వ్యాపారాలు విస్తరించే అవకాశం ఉండటంతో స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించనుంది. పెద్దపల్లి జిల్లాలోని యువతకు స్వస్థలంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ పెట్టుబడి దోహదపడుతుందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. పారిశ్రామిక సంస్థలు జిల్లాకు వస్తే స్థానికంగా నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శిక్షణకు కూడా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

**రత్నాపూర్ నుంచి జిల్లా పారిశ్రామిక ప్రగతికి కొత్త దిశ :**

రత్నాపూర్‌లో కోకాకోలా పరిశ్రమ ఏర్పాటు కేవలం ఒక గ్రామానికి సంబంధించిన అంశం కాకుండా, మొత్తం పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక ప్రగతికి కీలక పరిణామంగా మారనుంది. భారీ పెట్టుబడితో ప్రముఖ సంస్థ ఏర్పాటు కావడం ద్వారా జిల్లాలో మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉందని పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేసినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు.






టీఐడియా, టీప్రైడ్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాల ద్వారా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వివరించారు.

**స్వాతంత్ర్య వేడుకల వేదిక నుంచి అభివృద్ధి ప్రకటన :**

సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే ప్రసంగంలో రత్నాపూర్‌లో కోకాకోలా పరిశ్రమ ఏర్పాటు అంశం ప్రత్యేకంగా ప్రస్తావనకు రావడం ఈసారి ప్రత్యేకతగా నిలిచింది. జిల్లా అభివృద్ధి ప్రణాళికలో రత్నాపూర్‌కు కూడా చోటు దక్కిందనే సంకేతాన్ని ఈ ప్రకటన ఇచ్చింది. రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో రానున్న కోకాకోలా పరిశ్రమ భవిష్యత్తులో రత్నాపూర్ రూపురేఖలను మార్చడంతో పాటు రామగిరి మండలానికి పారిశ్రామికంగా కొత్త గుర్తింపు తీసుకురావడానికి అవకాశం ఉందని స్థానికులు ఆశిస్తున్నారు.

# జేబీసీసీఐ-12వ వేతన కమిటీ ఏర్పాటు చేయాలి

**రామగిరి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) :**



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్‌సీఎంకేఎస్-బీఎంఎస్) ఆర్జీ-3 ఏరియా సమావేశం శనివారం సెంటినరీ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఏరియా కమిటీ సభ్యులు, వివిధ ఫిట్ కమిటీల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఉప్పుమల్ల వంశీ మూడు తీర్మానాలను ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు. జేబీసీసీఐ-12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి, వేతన ఒప్పంద చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ అన్ని గనుల్లో కరపత్రాల పంపిణీ చేపట్టాలని తీర్మానించారు. అలాగే హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. కార్మికుల సమస్యలపై నిరంతరం చర్చించేందుకు ప్రతి నెల 10వ తేదీన లేదా రెండో శనివారం తప్పనిసరిగా ఏరియా కమిటీ సమావేశం నిర్వహించాలని మూడో తీర్మానం చేశారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కేంద్ర ఉపాధ్యక్షుడు అరుకల ప్రసాద్, ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ సమక్షంలో తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజువేని తిరుపతి, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ మద్రి సంతోష్, ఏఎల్‌పీ ఫిట్ సెక్రటరీ మీనుగు సంతోష్, ఫిట్ కమిటీ సభ్యులు రాయవేని రమేష్, హరీష్, వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రణవ్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొమ్మలగుడి శివాలయంలో పిరమిడ్ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక వినాయక గార్డెన్స్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 20 మంది రక్తదానం చేశారు.అదేవిధంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో స్పందన అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ.. ప్రణవ్‌బాబు అహర్నిశలు నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. యువ నాయకుడు ప్రణవ్‌బాబుకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమాల్లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాయిని రవి, జిల్లా ఉపాధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామారావు, పొనగంటి మల్లయ్య, జిల్లా కార్యదర్శులు రవీందర్, శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, తోట స్వప్న, ఒగ్గు రమేష్, ఎగతా అశోక్, మాచర్ల రాజు, యాట్ల అశోక్, కుతాడి తిరుపతి, పాతకాల అనిల్, పిట్టల రమేష్, పిడుగు భాగ్యలక్ష్మి, చిన్నింటి నాగేంద్ర, మంద అశోక్, పోతుల శ్రీనివాస్, గిరవేన శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్, రమేష్, లాయర్ రమేష్, ప్రవీణ్, మారేపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముువ్వన్నెల జెండా ఎగిరింది.. దేశభక్తి వెల్లివిరిసింది

**ధర్మారం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్):**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ధర్మారం మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,గ్రామ పంచాయతీల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.జాతీయ గీతాలాపనతో పరిసర ప్రాంతాలు దేశభక్తి భావంతో మార్మోగాయి.ధర్మారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ముందుగా వందేమాతరం గీతాలాపన నిర్వహించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనగణమన గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి. సుమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో కార్యదర్శి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.సెర్ప్ కార్యాలయ ఆవరణలో ఏపీఎం పోషం జాతీయ జెండాను ఎగురవేశారు.ఆయా



కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ సమైక్యత,దేశభక్తి, ప్రజాసేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.

**గ్రామాల్లోనూ ఉత్సాహంగా వేడుకలు**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. సర్పంచులు,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజల సమక్షంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలుచోట్ల విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు,జాతీయ గీతాలాపనతో మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. కార్యక్రమాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవీన్‌రావు, రెవెన్యూ సిబ్బంది, వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలకు పదివేల విరాళం....

## మాజీ ఎంపీపీ మార్పు రాజిరెడ్డి...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15( ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ లోని పి ఎం సి ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎంపీపీ బొప్పాపూర్ వాస్తవ్యులు మార్పు రాజిరెడ్డి పిల్లల మౌలిక సదుపాయాల కొరకు తన వంతుగా పదివేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి విరాళాలుగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# సిరిసేడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

సిరిసేడు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్, పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో పయనిస్తూ దేశానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విధేయతతో సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంశీకృష్ణ, పాలకవర్గ సభ్యులు సారంగం, రాజేశ్వరి, చంద్రమౌళి, శ్రీలేఖ, సహారిక, రమేష్, వరలక్ష్మి, అనూష, మైపాల్, ఉమాదేవి, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిరిసేడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

సిరిసేడు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్, పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో పయనిస్తూ దేశానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విధేయతతో సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంశీకృష్ణ, పాలకవర్గ సభ్యులు సారంగం, రాజేశ్వరి, చంద్రమౌళి, శ్రీలేఖ, సహారిక, రమేష్, వరలక్ష్మి, అనూష, మైపాల్, ఉమాదేవి, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

